

2 లో

## నీటికోసం సచివాలయం ముట్టడి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 28 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 155

# స్టూడెంట్ కిట్లు పంపిణీ చేసిన కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన స్టూడెంట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి, మాజీ జెడ్పిటిసి,ప్రముఖ వ్యాపార వేత్త, మార్కాపురం ఎమ్మెల్యే కందుల

# బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్



అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రకాశం జిల్లా కలెక్టర్ గా తమీమ్ అన్సారియా గురువారం ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ప్రకాశం కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు.అన్సారియా బాధ్యతల స్వీకారం కార్యక్రమం లో ఆమె కుటుంబ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# డిఎల్పిఓ నాగేశ్వరరావు సస్పెండ్

## - రూం కి రమ్మంటూ మహిళా ఉద్యోగి పై వత్తిడి



(అగ్ని న్యూస్, మార్కాపురం)

మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారి నాగేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తన కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగి పట్ల ఆయన అనుచితంగా ప్రవర్తించినట్లు నిర్ధారించిన అధికారులు ఈ మేరకు ఆయనను సస్పెండ్ చేసినట్లు స్పష్టమవుతుంది. కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న హరిత అనే మహిళ డీఎల్పిఓ నాగేశ్వరరావు తన పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ముగ్గురు అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.కమిటీలో మార్కాపురం ఎంపీడీవో, మార్కాపురం రూరల్ సిడిపిఓ, డ్వామా ఏపీడీలు సభ్యులుగా ఉన్నారు. వీరు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సిఫార్సు చేశారు. కలెక్టర్ సిఫార్సు మేరకు గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కన్నబాబు డిఎల్పిఓను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఇదే వ్యవహారంలో ఇప్పటికే కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసు సస్పెన్షన్ కు గురైన విషయం తెలిసిందే.

## ఏపీ లో ఇసుక అమ్మకాలకు ఆన్‌లైన్ పర్మిట్లే!





అగ్ని న్యూస్,అమరావతి : గనుల శాఖలో, ఇసుక అమ్మకాల్లో ఆన్‌లైన్ విధానం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఐదేళ్లు చేతి రాతతో ఇచ్చిన బిల్లులతో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం చెబుతోంది. దీంతో గత టీడీపీ హయాంలో ఉన్న ఆన్‌లైన్ విధానాన్నే తీసుకురానున్నారు. ఈ మేరకు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. ఇటు సీవరేజి వసూళ్ల కాంట్రాక్టర్లూ ఆన్‌లైన్ పర్మిట్లే ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

## నీటికోసం సచివాలయం ముట్టడి

**మొదటి పేజి తరువాయి**


అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల లోని స్థానిక కుమ్మర కాలనీ, వడ్డెర కాలనీ లో గత వారం నుంచి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీ వాసులు,మహిళలు గురువారం సచివాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నిసార్లు సచివాలయం చుట్టూ తిరిగినా స్పందన లేదని వాపోయారు. మేమంతా కూలీ పనులు చేసుకునే వాళ్ళం ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో మెయిన్ రహదారిపై ధర్నా చేస్తామని మహిళలు హెచ్చరించారు.

## స్టూడెంట్ కిట్లు పంపిణీ చేసిన కందుల

**మొదటి పేజి తరువాయి**

నారాయణ రెడ్డి సోదరులు కందుల రామిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తను కూడా చదువుకున్నానని,ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలతో విద్యార్థులకు ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు సమయానుసారంగా హాజరవుతూ తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేయుచున్న స్టూడెంట్ కిట్ ప్రతి ఒక్క విద్యార్థి వారికి ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడిన నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తదితర వస్తువులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పాఠశాల ఎంతో చరిత్ర కలిగి ఎందరికో ఉన్నత జీవితాన్ని కల్పించిందని ఇందులో చదువుకోవడం అదృష్టం అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు చిరుతను బంధించిన అధికారులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని దేవనగరం సమీపంలో చిరుత కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. అటవీ ప్రాంతంలో ఓ గుంతలో చిరుత చిక్కుకు పోవడంతో అధికారులు దాన్ని పట్టుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. బోను ఏర్పాటు చేసి పులి కోసం మేకను కూడా అక్కడ ఎర వేశారు. అయితే పులి అటుగా రాకపోవడంతో అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్ట్ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు.ఎట్టకేలకు మూడు జిల్లాల ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్.ఎస్ మూర్తి సహకారంతో చిరుత పులిని అటవీ అధికారులు బంధించారు. దీంతో గిద్దలూరు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పసుపు జెండాలతో దద్దరిల్లిన గొడ్రాలికొండ

### - జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యం





అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్ల పంచాయితీ రాజంపల్లి గ్రామ సమీపంలో వెలిసిన కలియుగ పుణ్యక్షేత్రమైన గొడ్రాలికొండ తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ పై నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని, ప్రతి నాయకుడు అండగా ఉంటానని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసులు రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ అప్పటిలో ఒక సామెత ఉండేది కష్టపడి పనిచేసిన కార్యకర్తల పక్కన పెట్టి మధ్యలో వేరే పార్టీ నుండి వచ్చిన వారికే పనులు జరుగుతాయి అనే సామెత.. ఇప్పుడు యర్రగొండపాలెంలో గూడూరి ఎరిక్షన్ బాబు సారధ్యంలో అలాంటి ఆటలు సాగవు అని అన్నారు. ఎందుకంటే ఎరిక్షన్ బాబు ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి పార్టీని భుజాన మోసిన వ్యక్తి. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త గురించి ఆయనకు తెలుసునని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో కష్టపడి పని చేసిన ప్రతి వ్యక్తిని పేరు పేరునా పలకరించే తత్వం ఆయనది అన్నారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరగనివ్వను అని తేల్చి చెప్పిన మన నాయకుడు ఈరోజు నిఖార్సైన కార్యకర్త, ఆర్థికంగా నష్టపోయినా కార్యకర్త భవిష్యత్తు గురించి ఆలోచించే వ్యక్తి ఎరిక్షన్ బాబు అని ఆయన కొనియాడారు. నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులారా... ఒక్కసారి ఆలోచించండి గత అసెంబ్లీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థికి 32 వేలకు పైగా మెజార్టీ ఉన్నటువంటి పరిస్థితి నుండి నియోజకవర్గం 5 వేలకు చేరిందంటే ఎరిక్షన్ బాబు వల్లనే కదా అని, ఇలాగే కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేస్తే 2029 ఎన్నికలలో విజయం సునాయాసం చేయగలరు అని ఖరాఖండిగా తేల్చి చెబుతున్నా మన్నారు. న్యాయం జరగలేదనే కార్యకర్త ఎవరైనా ఉంటే భవిష్యత్తులో మీ గురించి ఎక్కువగా ఆలోచించే వ్యక్తి ఎరిక్షన్ బాబు అని ఈరోజు ఈ స్థాయి రాకపోతే రేపటి రోజు పై స్థాయిలో వారిని ఉంచడమే అయన లక్ష్యం అన్నారు.అన్నింటినీ గమనించండి ఆర్భాటలకు వెళ్ళకండి. సంయమనం పాటించండి, రాజకీయ నేపథ్యంలో అలుపెరుగని పోరాటం ఆయనిదని ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చడమే ఎరిక్షన్ బాబు లక్ష్యమన్నారు. ప్రజలకు పథకాల అమలులో అందరికి న్యాయం చేకూరుస్తారన్నారు. అలాగే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, ఒక్కమాట అయితే నిజమని యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు మునుపెన్నడూ ఎక్కడ చూడని అభివృద్ధి, సంక్షేమం, న్యాయం చేకూర్చే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఎరిక్షన్ బాబు కే సొంతం అని మెట్టు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.నియోజకవర్గాల ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నా వెంట నడిచి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తోడుగా ఉండి ,న్యాయం చేస్తానని తెలిపారు.ఎవరెవరో కొత్తవాళ్ళు ఇప్పుడు కనిపిస్తున్నారని, వాళ్లందరికీ హెచ్చరిస్తున్న మా పాత కార్యకర్తలు నలిగిపోయి ఉన్నారని వాళ్లకు ఎవరైనా అడ్డు వస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రతి కార్యకర్త తలెత్తుకు బతికేలా చేస్తానని తెలిపారు.ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ఎరిక్షన్ బాబు తో కరచాలనం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనరల్ మెమో ఇచ్చిన ఎంపీడీవో




అగ్ని న్యూస్, పుల్లలచెరువు: మండలంలోని సచివాలయాలలో పనిచేస్తున్నటువంటి వివిధ శాఖల ఉద్యోగులకు పుల్లలచెరువు మండల ఎంపీడీవో ఈనెల 25న జనరల్ మెమోని ఇవ్వడం జరిగింది. ఫేషియల్ అటెండెన్స్ సరిగ్గా లేకపోవడం కారణం చేత అందుకు గల కారణాలను ఉద్యోగులు తెలపాలని ఉద్దేశంతో ఈ మెమో ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని 18 సచివాలయాలు ఉండగా సచివాలనికి ఇద్దరు ముగ్గురు చొప్పున ఈ జనరల్ మెమో అందుకున్నారని పేర్కొన్నారు. ఈ మెమోలు అందుకున్న వారిలో ముఖ్యంగా వీఆర్వోలు, సర్వేయర్ లు ఎక్కువ ఉన్నారని ఎంపీడీవో గురువారం తెలియజేశారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన కూటమి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బొడిచెర్ల గ్రామం నందు దూదేకుల ఖాసీం సాహెబ్ మేనకోడలు వివాహ మహోత్సవం లో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ , టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, ఫణి శివకృష్ణ, జనసేన నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నర్సరీ లకు లైసెన్సు తప్పనిసరి

### - ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ



అగ్ని న్యూస్, కొమరోలు: మండలంలోని తాటిచెర్ల మోటు వద్ద వున్న నర్సరీలను ఉద్యానశాఖ అధికారిని విష్ణు ప్రియ గురువారం తనిఖీ చేశారు. నర్సరీ లకు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలి అని సూచించారు. చీడ పురుగులు, తెగుళ్ల యాజమాన్యం చేసి నాణ్యమైన మొక్కలను రైతులకు అందించడమే నర్సరీల చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. లైసెన్సు లేని నర్సరీలకు నోటీసులు ఇచ్చారు. నర్సరీ చట్టం ప్రకారం అన్ని నర్సరీలు రిజిస్ట్రేషన్ చేసుకుని లైసెన్సు లు పొందాలి అని తెలిపారు. మొక్కలను అమ్మినప్పుడు రైతులకు రసీదులను అందించాలని తెలియజేశారు.

## ప్రతి విద్యార్థికి పుస్తకమే మంచి స్నేహితుడు




అగ్ని న్యూస్, దోర్నాల: ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదివి గౌరవంగా ఉండాలని కష్టపడి చదవి రేపటి భవిష్యత్తుకు ఆదర్శవంతులుగా మారాలని ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం అని వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఏరీక్షన్ బాబు తెలిపారు. దోర్నాల మండలం వై చెర్లోపల్లి పంచాయతీ మల్లికార్జున పురం గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని మాట్లాడుతూ తన బాల్యంలోని విద్యార్థి దశను గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులకు గౌరవం ఇవ్వడం వలనే సమాజంలో మాకు గౌరవం ఏర్పడిందని,అందుకోసమే విద్యార్థులందరూ గురువులను గౌరవించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే నాణ్యమైన విద్య అందించామని, విద్యార్థుల అవసరార్థం పాఠశాలలను పెంచి వినూత్న కార్యక్రమాలతో కార్పొరేట్ పాఠశాలతో పోటీగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసామన్నారు. రాబోయే రోజులలో విద్యా రంగంలో మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, పాఠశాలలలో అవసరమైన భవనాలు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను గాలికి వదిలేసారని నామమాత్రపు నాడు నేడు పనులతో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్య పట్ల నిజమైన విధేయతతో ఉన్నారన్నారు. అందుకే బడికి పోదాం రా అంటూ ప్రతి ఒక్కరికి చైతన్యం కల్పించి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో 100% అడ్మిషన్ పూర్తి చేశామన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ కిట్ బ్యాగు, యూనిఫామ్, పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి మస్తాన్ నాయక్, ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన కలెక్టర్ అన్సారియాకు స్వాగతం పలికిన వీఆర్వోల సంఘం



అగ్ని న్యూస్,ఒంగోలు: నూతన్ కలెక్టర్ గా తమీమ్ అన్సరియా గురువారం ఒంగోలం లోని కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వి ఆర్ ఓ జిల్లా సంఘం నాయకులు కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వి ఆర్ ఒ సంఘం అధ్యక్షులు వై . పీ. రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. సి. ఆదిరెడ్డి, జిల్లా ట్రెజరర్ పీ. జానయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రవికుమార్, జిల్లా నాయకురాల్లు రమణి, వినీల, జిల్లా నాయకుడు వెంకటరమణయ్య, కనిగిరి డివిజన్ అధ్యక్షులు రమేష్, వాసంతి లు కలిశారు .

## పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

- రైతు సంఘం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనీయర్ అసిస్టెంట్ ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు రూ.20 వేలు ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గత రబీ హాయంలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయిలను రైతాంగానికి వెంటనే చెల్లించాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్నారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన పచ్చి రొట్ట విత్తనాలు, వరి, వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90 శాతం సబ్సిడీపై రైతులకు అందించాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు రూ.15 లక్షలు, గాయపడిన వారికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.75 వేలు, ఉద్యానవన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు.గత సంవత్సరం రబీ కాలంలో కరువు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి పంటల బీమా నిధులు విడుదల చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు.ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నే సాంబశివరావు, రైతులు మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలో సౌకర్యాలు కల్పించాలి



### హెల్త్ డైరెక్టర్ కు వినతి పత్రం అందచేసిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,అమరావతి: హెల్త్ సెకండరీ డైరెక్టర్ ను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు కలసి వారి ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు. గిద్దలూరు పట్టణములో ఇటీవల ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించిన జనరల్ గవర్నమెంట్ 100 పడకల హాస్పిటల్ లో సౌకర్యాల లేమితో ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అన్ని విభాగాలకు సరిపడిన వైద్యపరికరాలు లేవని, వైద్యానికి వెళ్లిన పేద ప్రజలకు వారి జబ్బుల నిర్ధారణకు వైద్య పరీక్షలకు బయటకు పంపిస్తూ వున్నారు రోగులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన మందులు కూడా దొరకడం లేదని రోగులు బాధపడుతున్నారని, అంతే కాకుండా హాస్పిటల్ నిర్మాణము నాసిరకం మెటీరియల్ తో నిర్మాణం జరిగిందని వెంటనే చర్యలు తీసుకోవాలని పూర్తి స్థాయి లో మందులు,వైద్య పరికరాలు,వైద్యుల నియామకం, సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## అనుములపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓలు




అగ్ని న్యూస్, రాచర్ల: మండలంలోని అనుములపల్లి ఎంపీయూపీ పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారులు గిరిధర్ శర్మ, కోటేశ్వరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లోని పలు రికార్డ్ తనిఖీలు చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యన భోజనం పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం తయారు చేసి వడ్డించాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు మండల విద్యాశాఖ అధికారులు పిల్లలకు భోజనం స్వయంగా వడ్డించారు.అనంతరం టీచర్లతో, అంగన్వాడీ కార్యకర్తలతో నేను బడికి పోతా కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గిరిధర్ శర్మ, కోటేశ్వరావు మాట్లాడుతూ పిల్లలు పనిలో కాకుండా బడిలో ఉండాలని పిల్లలకు పాఠశాలలో సకల సౌకర్యలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది, సిఆర్ పి.మురళి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రారంభమైన గురు పౌర్ణమి వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం: గురు పౌర్ణమి పర్వదినం పునస్కరించుకొని మార్కాపురం నెహ్రూ బజార్లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం పంచామృత అభిషేకం, తదుపరి 24 గంటల పాటు ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామ సంకీర్తన ప్రారంభించారు. 28 వ తేది శుక్రవారం నుండి భక్తుల గృహాలలో ఉదయం 6 గంటలకు కాకడ హారతి జూలై 19 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మందిర వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపారు. జూలై 28 వ తేది సాయంత్రం 3 గంటలకు బాబా జీవిత చరిత్ర పై క్విజ్ ప్రోగ్రాం, 29 వ తేది భక్తి గీతాల పాటల పోటీ,30 వ తేది నుండి సాయి బిక్ష ,జూలై 4 నుండి వారం రోజులు ప్రముఖుల చే సప్తాహ ప్రవచనాలు, జూలై 11 వ తేది నుండి వారం రోజులు పారాయణలు జూలై 21 వ తేది గురు పౌర్ణమి పర్వదినం అద్భుతం గా నిర్వహిస్తున్నట్లు మందిర వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపారు. ఈ కోశాధికారి పి. యల్. యన్.వి.నాగరాజు, ఉపాధ్యక్షులు రామడుగు నాగా గోపి, చీతిరాల పవన్, షైక్ కరీం, గోపాలుని కృష్ణ మోహన్, కమిటీ సభ్యులు సురే నాగేశ్వర రావు, గోపిసెట్టీ కొండయ్య, వేంకటేశ్వర రెడ్డి,విజయ్, మహిళా సంఘ సభ్యులు , యూత్ కమిటీ సభ్యులు,పాల్గొని నామ సంకీర్తన ప్రారంభించినారు.

## పిక్కిలి తిరుపతయ్యకు వీల్ చైర్ బహుకరించిన డీలర్



అగ్నిన్యూస్, పెద్దారవీడు:మండలంలోని ప్రగల్లపాడు గ్రామానికి చెందిన పిక్కిలి తిరుపతయ్య ఆరోగ్యం సరిగా లేక గత కొంతకాలం నుండి నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న బద్వీడు గ్రామ టిడిపి బూత్ ఇంచార్జి మాజీ డీలర్ కంచర్ల చిన్న తిరుపాలు గౌడ్ సొంత నిధులతో వీల్ చైర్ ని అందజేశారు. ఈ సందర్భంగా పిక్కిలి తిరుపతయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యం సహకరించక పోవడంతో నడవలేక ఇబ్బంది పడుతున్న తిరుపతయ్యకు వీల్ చైర్ ఇచ్చి సహకరించిన మాజీ డీలర్ కంచర్ల చిన్న తిరుపాల్ గౌడ్, గ్రామ టిడిపి నాయకులు మూడమంచు కొండ గురవయ్య రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మూడమంచు కొండ గురవయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.



# పశువుల అపహరణ

## - ఆందోళన వ్యక్తం చేస్తున్న పశుపోషకులు




అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని కొంగలవీడు గ్రామంలోని బీసీ కాలనీ చెందిన దాదాపు ఎనిమిది మంది బీద రైతుల గేదెలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడం కలకలం రేపింది. ఎండల కాలము కావడంతో బీడు భూములకు మేతకు వెళ్లిన గేదెలు తిరిగి రాకపోయేసరికి కొంగలపూడి గ్రామంలోని బీసీ కాలనీ రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పందన బోయిన ఆవులమ్మ , పందన బోయిన బాలరాజు, పందనయిన రాజభూపాలు, సుబ్బలక్ష్మమ్మ, బోనబోయిన రమాదేవి, కొత్తకోట రాజకృష్ణ, పందన బోయిన పెద్దయ్య, గొల్ల వీర నారాయణ లకు చెందిన గేదెలు కనిపించడం లేదు. అధికారులు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీలుగా వర్మ, ఇక్బాల్ పేర్లు ఖరారు.?



అగ్ని న్యూస్,అమరావతి: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ అభ్యర్థులుగా ఎస్వీఎస్ఎన్ వర్మ, మహమ్మద్ ఇక్బాల్ పేర్లు ఖరారైనట్లు తెలుస్తోంది. పిఠాపురంలో పవన్ కోసం వర్మ తన సీటును త్యాగం చేయడంతో పాటు భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వర్మకు ఎమ్మెల్సీలతో పాటు మిగిలి ఉన్న మంత్రి పదవి కూడా ఇవ్వనున్నట్లు సమాచారం హిందూపురంలో బాలకృష్ణ గెలుపు కోసం కృషి చేసిన ఇక్బాల్‌కు సీటు ఖరారైనట్లు తెలుస్తోంది. త్వరలోనే వీరి పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశముంది.



RK అగ్ని న్యూస్ The Power Of Truth

28 శుక్రవారం , జూన్ 2024

# ఏపీ కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్ల కన్ను..?

**- ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం**

అగ్ని ప్రతినిధి, అమరావతి:

ఏపీ కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది.ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేవపెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

## కళ్లు చెదిరే ఆదాయం..

ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారాప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.

## ఏం జరిగిందంటే?

ఐదేళ్ల క్రితం వైసీపీ సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది

## ప్రభుత్వ మద్యం దుకాణాలు..

2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు. 2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది.వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకముందు వరకు సమర్థవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది.దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయించడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు.

## ప్రభుత్వమే అమ్మాలి... అందరికి అవకాశం ఇవ్వాలి..

కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు.సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది.డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించేవారు.గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పకున్నారని ప్రచారం జరిగింది.2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది.




## మద్యం ధరల నిర్ణయాధికారం ఎవరిది...

సాధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు.దుకాణాలకు అప్పగిస్తే జరిగే దారుణాలు ఎన్నో...

మద్యం విక్రయాలను గతంలో మాదిరి దుకాణాలకు అప్పగిస్తే దాంట్లో భారీగా అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. మద్యం దుకాణాలు-రాజకీయ నాయకులు- డిస్టిలరీలు కుమ్మక్కవుతాయి. దుకాణాలకు విక్రయాలతో వచ్చే 8శాతం కమిషన్‌లోనే షాపుల అద్దెలు, సిబ్బంది జీతాలు, ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు చెల్లించాల్సి ఉంటుంది. ఏ మాత్రం లాభదాయకం కాకపోయినా మద్యం సిండికేట్లు దుకాణాలు కావాలని ఒత్తిళ్లు పెంచడం వెనుక పెద్ద దందా ఉంటుంది. డిస్టిలరీలు బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యంతో పాటు నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తుంటాయి. మద్యాన్ని 20-30శాతం కల్తీ చేయడం ద్వారా లాభాలను పెంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రాంతాల వారీగా మద్యం దుకాణాలను దక్కించుకునే వారు బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు పెంచుకుంటారు. ఇదంతా ఓ దోపిడీ చైన్‌గా మారుతుంది.

## రిటైల్ వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించాలి...

మద్యం రిటైల్ వ్యాపారంలో ప్రభుత్వం ఉండటం వల్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అదే సమయంలో అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచితే ఏ బ్రాండ్‌ను కొనుగోలు చేయాలనే విచక్షణ వినియోగదారుడికి లభిస్తుంది. ఫలితంగా నాణ్యత విషయంలో కూడా కంపెనీలు రాజీపడకుండా ఉంటాయి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని బ్రాండ్ల లభ్యతే అధికంగా ఉంటుంది. బ్రాండ్లను ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారుడికి ఉండదు. గతంలో పాపులర్ బ్రాండ్ల విక్రయాలు ఎక్కువగా జరిగేవి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఈ సమస్య పరిష్కారం కాకపోగా దుకాణాల ముందు క్యూలైన్లలో పడిగాపులు పడే పరిస్థితి కల్పించారు.ప్రభుత్వానికి మద్యం నాణ్యతను నిర్ధారించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉంటుంది. అయా డిస్టిలరీలు ఇచ్చే ఇథనాల్ ఫార్ములా ఆధారంగా వాటికి అనుమతులు, ధరలను నిర్ణయిస్తుంటాయి.గత కొన్నేళ్లుగా కమిటీల పేరుతో లిక్కర్ డిస్టిలరీలను లొంగదీసుకోవడంపైనే ప్రభుత్వాలు దృష్టి సారించాయి.మద్యం తయారీ, నాణ్యత, కొత్త బ్రాండ్లకు అనుమతించే విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. దీంతో డిస్టిలరీలు ప్రభుత్వ పెద్దలు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. అన్ని బ్రాండ్లను అనుమతించి, కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ మద్యం సేవించే వారికి ఇస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయనే వాదన ఉంది.లిక్కర్ మార్ట్‌ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంచుకోవచ్చనే సూచనలు ఉన్నాయి.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల నిర్వహణ విధుల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది గతంలో మద్యం దుకాణాల్లో పనిచేసిన వారు కావడంతో ఐదేళ్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)